# పెద్ద కమతాలు చేయాలి

## వ్యవసాయ కార్పొరేటీకరణకు ఆర్థిక సర్వే సిఫార్సు



**న్యూఢిల్లీ:** వ్యవసాయరంగంలో కార్పొరేటీకరణను పరుగులు పెట్టించాలని ఆర్థిక సర్వే సిఫార్సు చేసింది. ఆహార లక్ష్యాలను సాధించడం, కూలీల కొరతను అధిగమించడం వంటి కారణాలను చూపుతూ ప్రస్తుతం ఉన్న చిన్న కమతాలను పెద్ద కమతాలుగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొంది. 'భారత రైతులు యాంత్రికీకరణను పెద్ద ఎత్తున చేపడుతున్నారు. అయితే, ఆహార లక్ష్యాలను సాధించాలంటే ఇది చాలదు. యాంత్రీకరణ మరింత జోరుగా సాగేందుకు పెద్ద కమతాలను ఏర్పాటు చేయడమే మార్గం' అని పేర్కొంది. ఈ సందర్భంగా ప్రపంచబ్యాంయకు అంచనాలను పేర్కొంది. '2050 నాటికి భారత జనాభాలో సగభాగం పట్టణాలకు చేరే అవకాశం ఉంది. వ్యవసాయ కార్మికుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 58.2శాతం నుండి 25.7శాతానికి పడిపోనుంది. దీనర్థం వ్యవసాయంలో పెట్టే ఖర్చు గణనీయంగా పెరగనుంది. దీనికి తగ్గట్టుగా వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకురావాలి' అని సూచించింది. వ్యవసాయ కూలీల సంఖ్య తగ్గడం ఇప్పుడే కనపడుతోంది. కొన్ని సంవత్సరాలుగా పెరుగుతున్న ట్రాక్టర్ల కొనుగోలే దీనికి నిదర్శనమని తెలిపింది. భవిష్యత్‌లో పెరగనున్న జనాభాను దృష్టిలో ఉంచుకున్నప్పుడు ఆహార ఉత్పత్తులు కూడా గణనీయంగా పెరగాల్సిఉందని, ప్రస్తుతం ఉన్న చిన్న కమతాలతో ఆ లక్ష్యాలను సాధించడం అసాధ్యమని పేర్కొన్న ప్రణాళికసంఘం భూ కమతాల సైజును పెంచాలని, యాంత్రీకరణ కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. భారీ మొత్తంలో ఖర్చయ్యే యంత్ర పరికరాల కొనుగోలుకు అవసరమైన సహాయాన్ని ఊడా అందించాలని పేర్కొంది.

**పెరుగుతున్న మహిళా రైతులు**

పట్టణీకరణ పెరుగుతుండటం, దాంతో పాటే వలసలు కూడా పెరగుతుండటంతో వ్యవసాయరంగంలో మహిళల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని ఆర్థికసర్వే తెలిపింది. 'మహిళలు రైతులుగా మారుతున్నారు. వ్యవసాయానికి సంబంధించిన అన్ని పనులను వారే చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మహిళా కూలీల సంఖ్య కూడా భారీగా పెరుగుతోంది.' అని పేర్కొంది. వ్యవసాయరంగంలో చోటుచేసుకుంటున్న ఈ మార్పులను పరిగణలోకి తీసుకున్నప్పుడు మహిళలకు మరింత ప్రోత్సాహం ఇవ్వాల్సిఉందని తెలిపింది. వ్యవసాయ నిధుల కేటాయింపులో 30శాతం మహిళలకు ప్రత్యేకించాలి. మిగిలిన రంగాలకూ దీనిని వర్తింపచేయాలి. స్వయం సహాయక సంఘాలను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలి. క్షేత్రస్థాయిలో నిర్ణయాలు తీసుకునే వ్యవస్థల్లో వారి ప్రాతినిధ్యం పెంచాలని సిఫార్సు చేసింది.

## వృద్ధి ఇలా...

2018-19 సంవత్సరానికి దేశ స్థూల దేశీయ ఉత్పత్తి (జిడిపి) వద్ధి రేటు 7 నుంచి 7.5 శాతం పెరుగుతుందని 2018 ఆర్థిక సర్వే అంచనా వేసింది. ఆర్థిక వద్ధి రేటు పెరగడానికి ప్రధాన కారణంగా జీఎస్టీ, బ్యాంక్ రీక్యాపిటలైజేషన్, సరళీకరణ, విదేశీ పెట్టుబడులు, ఎగుమతులు పెరగడమని వెల్లడించింది. జిఎస్టీ వంటి పలు సంస్కరణలు ప్రవేశపెట్టిన అనంతరం మార్చితో ముగిసే ఈ ఆర్థిక సంవత్సరంలో వాస్తవా జిడిపి వద్ధి రేటు 6.75 శాతంగా ఉండనున్నట్టు తెలిపింది. జిడిపి 6.5 శాతం ఉండొచ్చని గత ఏడాది ఆగస్టు నాటి అర్ధ వార్షిక సర్వే అంచనా వేసింది. అభివద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఇండియా ఒకటిగా నిలుస్తోందని, గత మూడేళ్లుగా సరాసరి వద్ధి రేటు నాలుగు శాతంగా ఉందని సర్వే పేర్కొంది. ఉత్పత్తి రంగం ఈ ఏడాది 8 శాతం వద్ధి చెందుతుందని సర్వే అంచనా వేసింది.




# మగ సంతానమే కావాలి!

- కొనసాగుతున్న లింగవివక్ష
- పింక్ సర్వే వెల్లడి

**న్యూఢిల్లీ :** మహిళా సమానత్వం గురించి చర్చ ఎంతగా జరుగుతున్నప్పటికీ దేశంలోని వివిధ ప్రాంతాల్లో లింగవివక్ష ఇంకా కొనసాగుతోంది. మగ సంతానం కోసం ఎదురుచూసే స్థితి ఇప్పటికీ ఉంది. భ్రూణ హత్యల సంఖ్య తగ్గినప్పటికీ ఒక మగపిల్లవాడైనా పుట్టేవరకు కాన్పులు కొనసాగించేసంస్కృతి ఇంకా ఉన్నట్లు ఆర్థికసర్వే పేర్కొంది. దేశంలో చోటుచేసుకుంటన్న లింగవివక్షపై ఈ సారి ప్రత్యేకంగా పింక్‌సర్వేను విడుదల చేశారు. ఈ సర్వే ప్రకారం స్త్రీ, పురుష నిష్పత్తి మరింత ఆందోళన కరంగా ఉంది. 2005-6లో ప్రతి 100 మంది శిశు జననాల్లో 39.4 శాతం బాలికాశిశువులు ఉండగా, 2015-16కు 39శాతానికే పరిమితమైంది. తమ ఆరోగ్య స్థితిగతులపై నిర్ణయాలు తీసుకుని వైద్యం చేయించుకునే చొరవను ఇప్పటికీ 25.5శాతం మంది మహిళలు చూపలేకపోతున్నారు. గృహసంబంధిత నిర్ణయాల్లో 26.4శాతం మంది మహిలదే ప్రేక్షకపాత్రే! పిల్లలను కనే విషయంలో 22శాతం మంది మహిళలు ఇప్పటికీ స్వయం నిర్ణయాన్ని తీసుకోలేకపోతున్నారు. ఉద్యోగ, ఉపాధి రంగాలకు దూరంగా 76శాతం మంది మహిళలు ఉన్నారు. 28శాతం మంది మహిళలు ఇప్పటికీ అక్షరాలకు దూరమే! 20 సంవత్సరాల లోపే తల్లులవుతున్న వారి సంఖ్య ఈ సర్వే ప్రకారం 20.6శాతం ఉంది

**సవరణ**

ప్రజాశక్తి దినపత్రికలో 25-01-2018వ తేదిన మెయిన్ ఎడిషన్ 6వ పేజిలో ప్రచురించబడిన ఆర్.సి.నెం. జి1/20/2016 ఎల్ఎ రూడీ ప్రకటన షెడ్యూల్ క్రమసంఖ్య 12లోని చొప్పవరపు నరసింహస్వామి పేరులో చివరి కాలమ్‌లో టాయిలెట్ - 21గా పొరపాటుగా ప్రచురించబడినది. దానిని టాయిలెట్-1గా గమనించగలరు.

- మేనేజర్, విజయవాడ

**NOTICE**

**Natural Resources Development Co-operative Society Ltd.**
H.No. 3-5-886/4/A, 3rd Floor, SL Square, Himayathnagar, Hyderabad-500 029.

**Final Notice to All the Members of the Society**

NRDCS Board has decided to give this final notice to All the members, residing at the address per Society's Membership Register, requesting them to contact the Secretary, before the 10th February, 2018 with the following information :

1. Your current residential address, with your phone numbers (mobile and/or landline) along with email ID, if any.
2. Whether you are interested in continuing your membership and take active interest in the affairs of the society by attending its General Body meetings?
3. Whether you are willing to make the necessary additional share-capital contribution and meet all the stipulations under the Act/Rules?

In the absence of a response to this notice, with your current address or your answers to points 2 and 3 above, it will be presumed that you have no desire to continue your association with the society and therefore your membership will be terminated. The amount standing to your credit in the books of the society shall be transferred to a suspense account and your name will be taken out of the membership register.

Place : Hyderabad
Date : 29-01-2018

**N.R.D.C.S.LTD.**
Secretary
Ph. : 9848083445

# ఆర్థిక నిర్వహణ సవాల్

(మొదటిపేజీ తరువాయి)

లేదని పెదవి విరిచింది. అయినా, దేశంలోకి పెద్ద ఎత్తున విదేశీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, ఫలితంగా వృద్ధి సానుకూలంగా ఉంటుందని పేర్కొంది. అయితే, ఈ విదేశీ పెట్టుబడులు కూడా ఉత్పత్తి రంగాల్లో కాకుండా సేవా రంగంలోకే పెద్ద ఎత్తున రానున్నాయని తెలిపింది. వ్యవసాయ రంగానికి సంబంధించి కార్పొరేటీకరణ దిశలో పరుగులు పెట్టించాలని సూచించింది. 'వ్యవసాయ యాంత్రీకరణకు దేశంలో ఉన్న చిన్న కమతాలు ఆటంకంగా మారుతున్నాయి. వీటిని పెద్ద కమతాలుగా మార్చాలి. అప్పుడే వ్యవసాయ రంగంలో అనుకున్న లక్ష్యాలు సాధించగలం' అని సూచించింది. ఈ సూచన అమలులోకి వస్తే చిన్న, మధ్య తరగతి రైతాంగానికి కష్టాలు తప్పవన్న ఆందోళన వ్యక్తమవుతోంది. పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడానికి వీలుగా ఇప్పటికే సవరించిన కార్మిక చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ప్రతిపాదనలో ఉన్న వాటికి చట్ట రూపం ఇవ్వాలని పేర్కొంది. ఇప్పటికే ఆరకొరగా ఉన్న కార్మిక హక్కులను మరింత దిగజార్చే ఈ చర్యను 'కార్మిక చట్టాల అమలు' అనే శీర్షికన ఆర్థిక సర్వేలో పొందుపరిచారు.

**కొన్ని సిఫార్సులు**

- న్యాయ వ్యవస్థలో ఫిర్యాదులు పేరుకు పోవడం, దీర్ఘకాలం పెండింగ్‌లో ఉండటం వంటి సమస్యలను పరిష్కరించాలి.
- ద్రవ్య రంగంలో వికేంద్రీకరణ, జవాబుదారీతనం పెంచాలి.
- కార్మిక చట్టాల అమలు కోసం సాంకేతికను వినియోగించాలి.
- సమ్మిళత అభివృద్ధి కోసం విద్య, వైద్య రంగాలపై దృష్టి సారించాలి.
- తీవ్రమవుతున్న వాయు కాలుష్యాన్ని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

**ప్రజా ఆకర్షక చర్యలు వద్దు**

'రానున్నది ఎన్నికల సంవత్సరం. అసాధారణ లక్ష్యాలను, పథకాలను ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉంది. అయితే, అటువంటి ప్రకటనలు ఫలితాలు ఇచ్చే అవకాశం లేదు. ఆ తరహా నిర్ణయాలు విశ్వసనీయతను దెబ్బతీసే అవకాశం ఉంది. ప్రభుత్వం ఇప్పటికే చేసిన వాటిని అమలు చేయడానికి ప్రాధాన్యత ఇస్తే చాలని ఆర్థిక శాఖ ప్రభుత్వానికి చూసించింది.

## వాతావరణ మార్పులపై ఆందోళన

దేశ వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పులపై ఆర్థికసర్వే తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై చొరవ చూపాలని పేర్కొంది. ఆర్థికసర్వే నిర్ధారణల ప్రకారం దేశ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరగుతున్నాయి. దీని ప్రభావం వ్యవసాయరంగంపై పడుతోంది. పంటల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతోంది. వాయుకాలుష్యం కూడా ఇదే స్థాయిలో పెరుగుతోంది. పెరుగుతున్న పట్టణీకరణ దీనికి కారణమని ఆర్థికసర్వే పేర్కొంది. వాయుకాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వాలు సమన్వయంతో వ్యవహరించాలని పేర్కొంది.




## వడ్డీ రేట్లు తగ్గకపోవచ్చు

రిజర్వు బ్యాంకు ఇకపై వడ్డీ రేట్లు తగ్గించడానికి చాలా తక్కువ అవకాశాలు ఉన్నాయని ఆర్థిక సర్వేలో అర్వింద్ సుబ్రమణ్యన్ పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం పెరుగుతున్నందున వడ్డీ రేట్లకు అడ్డంకింగా మారనుందన్నారు. ఫిబ్రవరి 7న ఆర్‌బిఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్వహించనుంది. కాగా గతేడాది ఆగస్టులో రెపో రేటులో 25 శాతం వడ్డీరేటు తగ్గించిన ఆర్‌బిఐ ఆ తర్వాత యథాతథంగానే కొనసాగిస్తుంది. వృద్ధి రేటు పుంజుకుంటుందని అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతున్నందున వడ్డీ రేట్లు తగ్గించడానికి అవకాశాలు తక్కువేనని అన్నారు. అలాగని వడ్డీ రేట్లను పెంచకపోవచ్చని అన్నారు.

### మౌలికానికి 4.5 లక్షల కోట్ల డాలర్లు

వచ్చే 25 ఏళ్లలో భారత మౌలిక వసతుల అభివృద్ధికి దాదాపుగా 4.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు అవసరం అవుతాయని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ప్రజల ఆర్థిక స్థాయిలు పెరుగుతున్న నేపథ్యంలో 2040 నాటికి ఈ మొత్తం అవసరం ఉంటుందని పేర్కొంది. కాగా ఇందులో భారత్ 3.9 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు మాత్రమే సమకూర్చుకోగలదని ఈ సర్వే పేర్కొంది. మరో 526 బిలియన్ డాలర్ల పెట్టుబడులు అవసరం అవుతాయి.

## ఐదు రాష్ట్రాల నుంచే అధిక ఎగుమతులు

తొలిసారి భారతీయ చరిత్రలో మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు దేశీయ ఎగుమతుల్లో 70 శాతాన్ని నమోదు చేసినట్టు ఆర్థిక సర్వే పేర్కొంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2016-17లో 8 శాతం పెరిగి 60.08 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇవి 55.56 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కొన్నేళ్లుగా ప్రతికూలంగా ఉంటూ వస్తున్న ఎగుమతులు 2016-17లో సానుకూలంగా మారాయని, 2017-18లో మరింత పెరుగునున్నట్టు పేర్కొంది. మొత్తంగా 2017-18లో ఎగుమతులు వద్ధి రేటు 12.1 శాతంగా ఉండనున్నట్టు తెలిపింది. విదేశీ మారక నిల్వలు వార్షిక ప్రాతిపదికన 14.1 శాతం పెరిగి, 409.4 బిలియన్ డాలర్లుగా నమోదైనట్టు ఆర్థిక సర్వే తెలిపింది.

## ప్రయివేటు పెట్టుబడులపైనే దృష్టి

దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రయివేటు పెట్టుబడులే ఇక దిక్కు అన్నట్లుగా ఆర్థిక సర్వే పరోక్షంగా పేర్కొంది. అంటే అన్ని రంగాల్లో పెట్టుబడుదారులకు అవకాశం ఉంటుందని చెప్పకనే చెప్పింది. యువత, మహిళలతో పాటు శ్రామిక శక్తికి మెరుగైన ఉద్యోగాలను అందుబాటులోకి తేవడం, ఉపాధి, పెట్టుబడుల ప్రవాహం పెంచే సంస్కరణలకే పెద్దపీట వేస్తుందని ఆర్థిక సర్వే సంకేతాలు పంపింది. ఉపాధి రంగాలైన టెక్స్‌టైల్స్, లెదర్, అపెరల్స్, జెమ్స్, జ్యూవెలరీ వంటి శ్రామిక శక్తి అధికంగా ఉన్న రంగాలకు బడ్జెట్‌లో ప్రోత్సాహకాలు ఉంటాయని భావిస్తున్నారు.




ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ గురువారం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో వ్యవసాయ ఉత్పాదకతను పెంచి.. ప్రైవేట్ పెట్టుబడులు, ఎగుమతులు వద్ధి చెందే చర్యలకు ప్రాధాన్యత ఇవ్వవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. వీటికి తోడు ప్రయివేటు పెట్టుబడులు, ఎగుమతులపై ఆర్థిక వద్ధి వేగాన్ని నిలకడగా కొనసాగించడం కీలకమని సర్వే పేర్కొంది.

## లక్ష కోట్ల వాటాల విక్రయం..!

**న్యూఢిల్లీ :** ప్రభుత్వ రంగ సంస్థల్లోని వాటాలను ప్రయివేటుకు కట్టబెట్టడానికి ఉద్దేశించిన డిజిన్వెస్ట్‌మెంట్ మరింత వేగం పుంజుకోనుందని అంచనా. 2018-19లో రూ.90,000 కోట్ల విలువ చేసే పిఎస్‌యుల వాటాలను ఉపసంహరించుకునే అవకాశాలు ఉన్నాయని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇది 2017-18 డిజిన్వెస్ట్‌మెంట్‌తో పోల్చితే 15-20 శాతం అదనం. గతేడాది ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ మాట్లాడుతూ రూ.72,500 కోట్ల విలువ చేసే పిఎస్‌యులను వాటాలను ఉపసంహరించుకోనున్నామన్నారు. కాగా ఇప్పటి వరకు రూ.54,338 కోట్ల విలువ చేసే పిఎస్‌యుల వాటాలను మార్కెట్ శక్తులకు విక్రయించారు.

## పెదగొట్టిపాడు ప్రధాన నిందితుల అరెస్టులో తాత్సారం

### జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యుడు రాములు

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి**

గుంటూరు జిల్లా పెదగొట్టిపాడు గ్రామంలో దళితులపై దాడిచేసిన ప్రధాన నిందితులను తక్షణం అరెస్టు చేయాలని జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యుడు కేషపాగుల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఎస్‌పి, కలెక్టర్ నిందితుల సామాజిక తరగతికి చెందిన వారు కావడం వల్ల దళితులు గ్రామ బహిష్కరణకు గురైనా, ప్రధాన నిందితుల అరెస్టులో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో రాములు సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంగళవారం పెదగొట్టిపాడు సందర్శిస్తామని, ఆ జిల్లా కలెక్టర్, ఎస్‌పితోపాటు బాధితులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

# కళలతో మానసికోల్లాసం

### కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ చీఫ్ కమిషనర్ వై.ఎస్.సహారవత్

**ప్రజాశక్తి-గుంటూరు సిటీ ప్రతినిధి**

కళలను, కళాకారులను గౌరవించటం భారతీయ సంప్రదాయమని కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ చీఫ్ కమిషనర్ వై.ఎస్.సహారవత్ అన్నారు. కళలు మనిషికి మానసికోల్లాసాన్ని కలిగించి ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని పేర్కొన్నారు. గుంటూరులో ది ఇండియన్ టుబాకో అసోసియేషన్ హాల్‌లో 31వ సెంట్రల్ రెవెన్యూ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ బోర్డు ఆధ్వర్యంలో సబ్ జోనల్ కల్చరల్ మీట్ 2017-18 సోమవారం నిర్వహించారు. ఇన్‌కంటాక్స్, సిజిఎస్‌టి, సర్వీస్ టాక్స్ డిపార్టుమెంట్లకు చెందిన కళాకారుల ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా హాజరైన సహారవత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇన్‌కంటాక్స్, సిజిఎస్‌టి, సర్వీస్ టాక్స్ డిపార్టుమెంట్లకు చెందిన ఉద్యోగులకు కల్చరల్ మీట్‌ను నిర్వహిస్తోందన్నారు. కొన్నేళ్లుగా హైదరాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్న పోటీలను తొలిసారిగా నవ్యాంధ్ర రాజధాని ప్రాంతమైన గుంటూరులో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇదిలా ఉండగా 12 విభాగాల్లో నిర్వహించే పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కళాకారులు తరలివచ్చారన్నారు. విజేతలు ఫిబ్రవరి 5,6 తేదీల్లో కొచ్చిలో నిర్వహించే సౌత్‌జోనల్ పోటీల్లో పాల్గొననున్నారు. అక్కడ విజయం సాధించినవారు జాతీయ స్థాయిలో ఫిబ్రవరి 20,21,22 తేదీల్లో పూణేలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారు.



కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ చీఫ్ కమిషనర్ వై.ఎస్.సహారవత్‌ను సత్కరిస్తున్న కస్టమ్స్ సిబ్బంది

**LAURUS Labs**
Knowledge . Innovation . Excellence

**Laurus Labs Limited**

**Regd.Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
**Corporate Office:** 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 40 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

**(CIN: L24239AP2005PLC047518)**

Extract of Unaudited Consolidated Financial Results of Laurus Labs Limited for the quarter and nine months ended December 31, 2017 prepared in compliance with Indian Accounting Standards.

(₹ in millions)

| SL. No. | Particulars | Quarter ended | | | Nine months ended | | Year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | 31-Dec-17 | 30-Sep-17 | 31-Dec-16 | 31-Dec-17 | 31-Dec-16 | 31-Mar-17 |
| | | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Audited) |
| 1 | Total Income from Operations | 4,789.31 | 5,386.10 | 5,097.29 | 15,087.63 | 14,516.31 | 19,315.49 |
| 2 | Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items) | 485.54 | 696.00 | 540.54 | 1,733.28 | 1,545.73 | 2,351.95 |
| 3 | Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items) | 485.54 | 696.00 | 540.54 | 1,733.28 | 1,545.73 | 2,351.95 |
| 4 | Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items) | 348.70 | 487.55 | 450.19 | 1,225.30 | 1,189.43 | 1,902.76 |
| 5 | Total Comprehensive Income for the period | 347.72 | 488.46 | 447.96 | 1,222.26 | 1,184.34 | 1,897.57 |
| 6 | Equity Share Capital | 1,060.30 | 1,060.30 | 1,057.56 | 1,060.30 | 1,057.56 | 1,057.56 |
| 7 | Reserves (Excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year | | | | | | 12,246.92 |
| 8 | Earnings Per Share (of ₹ 10/- each) | | | | | | |
| | 1. Basic : ₹ * | 3.29 | 4.61 | 4.50 | 11.57 | 13.40 | 20.78 |
| | 2. Diluted : ₹ * | 3.28 | 4.58 | 4.48 | 11.53 | 11.95 | 18.79 |

* Not annualised for quarter and nine months ended

**Notes:**

1. Additional information on standalone financial results for the quarter and nine months ended December 31, 2017

(₹ in millions)

| SL. No. | Particulars | Quarter ended | | | Nine months ended | | Year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | 31-Dec-17 | 30-Sep-17 | 31-Dec-16 | 31-Dec-17 | 31-Dec-16 | 31-Mar-17 |
| | | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Audited) |
| 1 | Total Income from Operations | 4,737.68 | 5,334.81 | 5,049.85 | 14,927.41 | 14,447.98 | 19,183.17 |
| 2 | Profit before tax | 497.75 | 711.42 | 545.43 | 1,777.03 | 1,604.81 | 2,450.20 |
| 3 | Profit after tax | 358.91 | 504.14 | 464.13 | 1,267.87 | 1,272.48 | 1,999.59 |
| 4 | Total Comprehensive Income for the period | 356.15 | 505.88 | 462.24 | 1,263.90 | 1,267.31 | 1,993.10 |

2. The above is an extract of the detailed format of Quarterly/Nine months ended Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Nine months ended Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com
3. The Government of India introduced the Goods and Services Tax (GST) with effect from July 01, 2017. Accordingly, in compliance with Indian Accounting Standard (Ind AS) 18 - 'Revenue', Income from operations for the quarter ended December 31, 2017 and September 30, 2017 are presented net of GST. Income from operations of earlier periods included Excise duty which is now subsumed in GST. Income from operations for the nine months ended December 31, 2017 includes Excise duty up to June 30, 2017.
4. The unaudited financial results have been reviewed by the Audit Committee of the Board and approved by the Board of Directors of the Company at their respective meetings held on January 29, 2018.

By order of the Board
For **Laurus Labs Limited**

Place: Hyderabad
Date : January 29, 2018

**Dr. Satyanarayana Chava**
Whole Time Director & Chief Executive Officer